www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews    akshithatelugudaily

సంపుటి : 14  సంచిక : 227 | శుక్రవారం 19, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# రాసిపెట్టుకోండి...



## జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం

## కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి

2లో

రాసిపెట్టుకోండి..జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లా డుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు.



# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు

వివరాలు 5లో..

- అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు
- మేం ఊరుకున్నా..రేపు మోడీ ఊరుకుంటాడా
- మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు
- కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు
- లోక్‌సభ ఎన్నికల తరవాత రాజకీయ గందరగోళం
- బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది
- తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది
- 22నుంచి బస్సు యాత్రలు చేపడతాం
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు

తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసు కొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పడే వద్దని వారించానని కేసిఆర్ తెలిపారు.





## బీజేపీకి రూ.500 కోట్లు ఇచ్చినందుకే శరత్ చంద్రారెడ్డికి బెయిల్

వార్త 2లో



# నోరు అదుపులో ఉంచుకో.. బట్టలూడదీసి కొడ్తా..

వివరాలు 2లో..

- కోమటిరెడ్డి బ్రదర్స్ కు జగదీష్ రెడ్డి తీవ్ర హెచ్చరిక
- వైఎస్ బిక్షతో బతికినోళ్లు కేసీఆర్ ను విమర్శిస్తారా
- నల్గొండ జిల్లాకు పట్టిన శని ఈ ఇద్దరు బ్రదర్స్
- ఆంధ్ర బ్రోకర్స్ అంటూ వారిపై శివాలెత్తిన బీఆర్ఎస్ నేత



## నా గెలుపును ఆపలేరు.. కిషన్‌రెడ్డి

వార్త 2లో



## తొలి రోజునే పలువురు బిజెపి అభ్యర్థుల నామినేషన్

వార్త 2లో




## రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి : అమిత్ షా

వార్త 2లో




## దేశ ప్రజలపై ఒకే భాష, ఒకే చరిత్రను రుద్దేందుకు కాషాయ పార్టీ కుట్ర : రాహుల్

వార్త 2లో



## ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..

# రాసిపెట్టుకోండి...

## జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం

**కేరళ , అక్షిత ప్రతినిధి :**

రాసిపెట్టుకోండి..జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లా డుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయని .. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం తనకు ఆశ్చర్యాన్ని కలిగించింద న్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోదీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోదీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపిం చారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు.

# నోరు అదుపులో ఉంచుకో..బట్టలూడదీసి కొడ్తా..

## కోమటిరెడ్డి బ్రదర్స్ కు జగదీష్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

## వైఎస్ భిక్షతో బతికినోళ్లు కేసీఆర్ ను విమర్శిస్తారా

## నల్గొండ జిల్లాకు పట్టిన శని ఈ ఇద్దరు బ్రదర్స్

## ఆంధ్ర బ్రోకర్స్ అంటూ వారిపై శివాలెత్తిన బీఆర్ఎస్ నేత

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

తాను నిఖార్సయిన ఉద్యమకారుడినని, ప్రజల కోసం ఎన్నిసార్లైనా జైలుకు పోయే దమ్మున్న నాయకుడినని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. తనను విమర్శించే అర్హత కోమటిరెడ్డి బ్రదర్స్‌కు లేదని చెప్పారు. వారిద్దరికి బ్రోకర్లు అని పేరుందన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఆయన నల్లగొండలో మీడియాతో మాట్లాడారు. అన్నదమ్ముళ్లు ఇద్దరు కలిసి నల్లగొండ జిల్లా అన్నదాతలను మోసం చేశారన్నారు. సాగర్ నీళ్లను ఆంధ్రకు అమ్మి అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్ద ముడుపులు తీసుకున్నారని ఆరోపించారు. వైఎస్ ఇచ్చిన భిక్షతో బతికినోళ్లు.. కేసీఆర్‌పై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. లేదంటే బట్టలూడదీసి కొడతామంటూ హెచ్చరించారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీకి ఓటెయ్యాలని చెప్పిన దగాకోర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని ఫైర్ అయ్యారు. తన చరిత్ర ఏమిటో, కోమటిరెడ్డి బ్రదర్స్ చరిత్ర ఏంటో చర్చ పెడదామా అంటూ సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సోదరులు నల్లగొండ జిల్లాకు పట్టిన శని అని, వారికి సంస్కారం లేదన్నారు. ప్రజల ముందు వారి బండారం బయటపెడతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముమ్మాటికీ బీజేపీ మనిషేనని, కమలం పార్టీలోకి పోతాడని కాంగ్రెస్ మంత్రులే లీకులు ఇస్తున్నారని చెప్పారు. కేసీఆర్ జోలికి వస్తే తన్ని తరిమేస్తామని హెచ్చరించారు.

# బీజేపీకి రూ.500 కోట్లు ఇచ్చినందుకే శరత్ చంద్రారెడ్డికి బెయిల్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

బీజేపీకి ఐదు వందల కోట్లు ఇచ్చినందుకే అరెస్టయిన అరబిందో డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి బెయిల్ మంజూరైందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఇవాళ ఆయన మీడియా తో మాట్లాడుతూ.. బాండ్ల విషయంలో బీజేపీ సమర్థించుకుంటున్న తీరు గర్హనీయమన్నారు. అవినీతి డబ్బు పార్టీలకు వస్తే అది నీతి వంతంగా మారిపోతుందా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు బీజేపీ సహకరించలేదన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చిందో చెప్పాలని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వేములవాడ, కొండగట్టు ప్రసాదం స్కీం కింద ఒక్క రూపాయి అయినా ఆయిన తీసుకు వచ్చారా అని ప్రశ్నించారు. రాముడి పేరు మీద రాజకీయం చేస్తున్నారని పొన్నం మండిపడ్డారు. రాముడిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నా రు. ఒకవేళ తాను రాముడి గురించి తప్పుగా ఏమైనా మాట్లాడినట్టు బీజేపీ ఎంపీ బండి సంజయ్ నిరూపిస్తే తాను సజీవ దహనానికి సైతం సిద్ధమన్నారు. తాము రాముడిని ఆరాధిస్తాం కానీ రాజకీయా లు చేయబోమని తెలిపారు. తెలంగాణలో ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పొన్నం వ్యాఖ్యానించారు.

# నా గెలుపును ఆపలేరు.. కిషన్‌రెడ్డి

**సికింద్రాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యా రు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలి యదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు.

# కేసీఆర్ దిశానిర్దేశం

## ఉదయం పొలం బాట..! సాయంత్రం రోడ్డు షోలు..!!

## ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్లనున్న కేసీఆర్

## 17 ఎంపీ నియోజకవర్గాల అభ్యర్థులకు బీ ఫారాలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశం ముగిసింది. దాదాపు రెండున్నర గంటలకు పైగా ఈ సమావేశం కొనసాగింది. 17 ఎంపీ నియోజకవర్గాల అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల విలువ చేసే చెక్కులను కూడా కేసీఆర్ అందించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచా రం, అనుసరించే వ్యూహంపై గులాబీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దే శం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి అధినేత కేసీఆర్ సరి కొత్త పంథా ఎంచుకున్నట్లు సమాచారం. ఎండిన పంట పొలాలను పరిశీలించడంతో పాటు రోడ్డు షోల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటల వరకు పొలం బాట.. సాయంత్రం నుండి ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో 2-3 చోట్ల రోడ్డు షోలు నిర్వహించనున్నట్లు సమాచారం. సిద్దిపేట, వరంగల్‌లో లక్ష మందితో భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు హాజరయ్యారు. తెలంగాణ భవన్‌కు చేరుకున్న కేసీఆర్‌కు మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు గులాబీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. భవన్ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పూలమాల వేశారు. అనంతరం కేసీఆర్ గులాబీ శ్రేణులకు అభివాదం చేస్తూ భవన్‌లోకి వెళ్లారు.

# తొలి రోజునే పలువురు బిజెపి అభ్యర్థుల నామినేషన్



## మల్కాజిగిరిలో ఈటల

## ముందుగా కట్టమైసమ్మ ఆలయంలో పూజలు

## ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి

## ఈటల గెలుపు ఖాయమన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## కాంగ్రెస్, బీఆర్ ఎస్ ను చిత్తుగా ఓడించాలని ఈటల పిలుపు

## మహబూబ్ నగర్ లో డి కె అరుణ

## నాగర్ కర్నూలులో పి రాములు

## మెదక్ లో రఘునందన్

## నల్గొండలో శానంపూడిల నామినేషన్స్

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో బీజేపీ విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**ఈటలను గెలిపిద్దాం..**

రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు.

**ఆ పార్టీలకు డిపాజిట్ గల్లంతే : ఈటెల**

కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు డిపాజిట్ దక్కకుండా చేయాలని ఈటల ఓటర్లను కోరారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఆర్ఓ గౌతం పొట్రు కు నేడు తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నారన్నారని విమర్శించారు. ప్రజల నుంచి మోదీకి మంచి స్పందన వస్తుందని, అనేక వర్గాల ప్రజలు, సంఘాలు మరొక సారి మోడీని గెలిపించేందుకు మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ముస్లిం మహిళలు కూడా మోదీకి పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాతే దేశానికి ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు పెరిగాయన్నారు.

**కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు**

అంతకుముందు ఈటల తన నామినేషన్ పత్రాలను ఆయన సతీమణి జమునతో కలిసి శామీర్ పేట్ కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరేందర్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పా రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సామ రంగారెడ్డి , కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బాషా, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

**డీకే అరుణ, రఘునందన్ నామినేషన్**

తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. తొలి రోజు బీజేపీ అభ్యర్థులు రఘునందన్ రావు, డీకే అరుణ లు నామినేషన్ దాఖలు చేశారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ, మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు నామినేషన్ వేశారు. ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి ఆయా జిల్లాల కలెక్టరేట్ లలో



రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఇక కరీంనగర్ లోక్ సభ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి కోట శ్యాం కుమార్, నిజామాబాద్ లోక్ సభ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు రాపెల్లి సత్య నారాయణలు నామినేషన్ దాఖలు చేశారు.

**నాగర్ కర్నూలు బిజెపి అభ్యర్థి**

అలాగే నాగర్ కర్నూల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి పి.రాములు, నల్గొండ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి లు నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.



# ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, దర్యాప్తు సీబీఐకి అప్పగించాలని కోరుతూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం గురువా రం నాడు విచారణ చేపట్టింది. జస్టిస్ సుందరేష్, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. విచార ణను జులై 24వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం. సుప్రీంకోర్టు వేసవి సెలవుల అనంతరం కేసు విచారణ చేపడతామని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ల ధర్మాసనం తెలిపింది. ఓటుకు నోటు వ్యవహారంపై సీబీఐ విచారణ చేపట్టాలని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా వాయిదా పడిన ఈ కేసు.. ఇప్పుడు మళ్లీ వాయిదా పడింది. ఈ కేసులో చట్టానికి సంబంధించి అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని, ఆ వివరాలను అందిం చేందుకు సమయం కావాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

# రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి : అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని అమేథి నుంచి రాహుల్ పోటీ చేయాలని కాంగ్రెస్ ఎంపీకి సవాల్ విసిరారు. అమేథి నుంచి రాహుల్ గాంధీ ఎందుకు బరిలోకి దిగలేదో ఓటర్లకు, మీడియాకు అర్థమైందని అన్నారు. గుజరాత్‌లోని గాంధీన గర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అమిత్ షా ఓ టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు లేకుంటే బీజేపీ 180 స్థానాలకు మించి గెలవదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలను అమిత్ షా తోసిపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రతిసారీ ఈవీఎంలను నిందించడం పనిగా పెట్టుకుందని అమిత్ షా ఆరోపించారు. ఇవే ఈవీఎంలతో నే కాంగ్రెస్ తెలంగాణ, చత్తీస్‌ఘడ్, రాజస్దాన్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిందని, వారు ఎన్నికల్లో ఓడిపోతే మాత్రం ఈవీఎంలను నిందిస్తారని అన్నారు.


# దేశ ప్రజలపై ఒకే భాష, ఒకే చరిత్రను రుద్దేందుకు కాషాయ పార్టీ కుట్ర : రాహుల్ గాంధీ

దేశ ప్రజలపై ఒకే చరిత్ర, ఒక జాతి, ఒకే భాషను రుద్దాలని బీజేపీ కోరుకుంటోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. కేరళలోని కన్నూర్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. భారత్ వైవిధ్యతను కాంగ్రెస్, యూడీఎఫ్ ఆమోదిస్తాయని, తాము భిన్న భాషలను, భిన్న సంస్కృతులను, భిన్న చరిత్రను గౌరవిస్తామని చెప్పారు. దేశ ప్రజల భిన్నమైన భావాలను గుర్తెరిగి అంగీకరిస్తామని అన్నారు. ఉదాహరణకు కేరళ నుంచి మళయాళాన్ని తొలగిస్తే రాష్ట్రంలోని మహిళ తన పిల్లలకు ఈ భూమి గొప్పతనం గురించి ఎలా వివరించగలదని రాహుల్ ప్రశ్నించారు. అందుకే భిన్న భాషలు, సంస్కృతులు, చరిత్రను తాము ఆమోదిస్తామని వివరించారు.

# హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

## ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

రాబోయే హనుమాన్ జయంతి పురస్కరించుకుని గురువారం ఎల్.బి.నగర్ శాసనసభ్యుల .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుంది అన్నారు. దానిలో బాగంగా హనుమాన్ జయంతి రోజు అనగా మంగళవారం రోజున సాయంత్రం 04.00 గంటలకు వనస్థలిపురం గురుద్వారా దగ్గర ఉన్న రామాలయం నుండి శోభాయాత్ర ప్రారంభం అయి వనస్థలిపురం పోలీస్ స్టేషన్, రెడ్ ట్యాంక్,ఎన్.జీ.ఓస్. కాలనీ, ఎస్.కె.డి. చౌరస్తా, వైదేహినగర్,సాహెబ్ నగర్ త్రినేత్ర హనుమాన్ దేవాలయం వద్ద ముగుస్తుంది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షరాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు,మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు ,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో జోరుగా బిజెపి ప్రచారం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరుతు మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగల్ విండో డైరెక్టర్ కన్నె కంటి వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, సింగం లింగయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్,ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, కొడారి వెంకటేష్,సుర్వి హరిబాబు, గుండాల అంజన్న,గుంటోజు కృష్ణమాచారి, కడగంచి జంగయ్య, కానుకుర్తి అంజయ్య, దోగిపర్తి భాస్కర్,చిన్నపాక స్వామి, గొరిగె బీరప్ప,వడ్డేపల్లి శ్రీనివాస్,నకిరేకంటి సుదర్శన్, కాలేరు హరికృష్ణ, చంద్రగిరి వెంకటేష్, రుద్ర గణేష్, అక్కినపల్లి రాము, క్యాస సత్యనారాయణ, దావనూరు రమేష్, కంబాలపల్లి సైదులు,హనుమంతరావు,కాండూరి నరేష్, బర్ల సాయి,పెండెం శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి స్కూల్ ఆప్ ఎక్సలెన్సీ లో శ్రీరామనవమి వేడుకలు





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

శేరిలింగంపల్లి నియోజకవర్గ కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ "శ్రీది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో గురువారం రోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ విద్యార్థి విద్యార్థిని వేషధారణలో అలరించారు .5, తరగతి విద్యార్థిని సీతాదేవిగా జల్లే,ప్రసిని , రాముడి గా టి, ధ్రువన్ తేజ్, లక్ష్మణునిగా వి, వర్షిత్ , హనుమంతుడిగా 4, తరగతి విద్యార్థి అఖిల్ పోషించారు. ప్రిన్సిపాల్ భావన మాట్లాడుతూ. విద్యార్థులను అభినందించారు రామాయణం గురించి రాముడు ఒక్క ఆదర్శ జీవనం గురించి ఏక పత్ని వృతుడు పితృవాక్య పరిపాలకుడు గా , సకల గుణాభిరాముడు గా ఖ్యాతి పొందిన రామాయణ గాధ గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కామేశ్వరి, శ్రీదేవి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ...

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్....





జనగామ, అక్షిత ప్రతినిధి:

గురువారం నాడు, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, ఖిలాషాపూర్, కుసుమబాయి తండా గ్రామ పంచాయతీల పరిధిలో గల తాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా వేసవి కాలం దృష్ట్యా తాగునీరు అందించే వనరులను ఆయన పరిశీలించి, సంబం ధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇప్పటికే రూపొందించిన తాగునీరు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను తనిఖీ చేసి, బడ్జెట్ అంచనా వ్యయానికి సంబంధించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పక్కా ప్రణాళికతో మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎస్డీఎఫ్ కింద మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను పర్యవేక్షించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మీపతి, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి





వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి

గురువారం భారతీయ జనతా పార్టీ మల్కాజ్ గిరి లోక్ సభ అభ్యర్థిగా ఈటల రాజేందర్ శామీర్ పేట నివాసం నుండి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బిజెపి నాయకులు ,కార్యకర్తలతో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అనంతరం నామినేషన్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# ఆపద అంటే నేనున్నా...ఆపద్బాంధవుడు...

## మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి...





జనగామ/ బచ్చన్నపేట/ కొడవటూరు, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు,మృత ులకుటుంబాలను అండగా నిలుస్తున్న గంగం సతీష్ రెడ్డి... మరో నాలుగు కుటుంబాలకు అండగా నిలిచారు... జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,కొడవటూరు గ్రామంలో నడిగట్టు మల్లయ్య , మేక ఎర్రబీరు మల్లయ్య, ఆత్కూరి మల్లమ్మ, ముక్కెర ఐలయ్య, మరణించడం జరిగింది. నాలుగు కుటుంబాలను సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పరామర్శించి మనోధైర్యాన్ని నింపి... నేనున్నానని వారికి ధైర్యాన్ని ఇచ్చారు... వారికి ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే ఆర్థిక సాయం అందిస్తున్న గంగం సతీష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, సీనియర్ నాయకులు కరికె కరుణాకర్, ఏళ్ల యాకం రెడ్డి, కందారం కనక చారి , మల్లం రాజమల్లయ్య, పుర్మ రామ్ రెడ్డి, దండగుల యాదగిరి, యేష బోయిన బాల సిద్ధులు, కట్ట సిద్ధి లింగం, మినలాపురం చింటూ శివకుమార్, పుప్పాల గణేష్, టేకులపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కె. చంద్రశేఖర రావు చేతుల మీదుగా బి ఫారం అందుకున్న భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశం...



జనగామ, అక్షిత ప్రతినిధి:

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం రోజు భువనగిరి పార్లమెంటు ఎన్నికకు పోటీచేయుటకు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామా మల్లేష్ కి "బీ" ఫారం అందజేసీన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు... కార్యక్రమంలో జనగామ గౌరవ శాసన సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి... భువనగిరి పార్లమెంటు గులాబీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నికల నేపథ్యం లో అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రావిణ్య

వరంగల్ , అక్షిత బ్యూరో:

వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ నామినేషన్ ల స్వీకరణ నేటి నుండి జిల్లా కలెక్టరేట్ లో జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తున్న వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



# బి.సి నాయకులకు ఓట్లు వేసుకుని గెలిపించి ఐక్యత ను చాటాలి...

## భేరి. రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జాతీయ బీసీ ఐక్యవేదిక చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరిరామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంటు లోకసభ ఎన్నికల సందర్భంగా పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్రాల్లో, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంపీ అభ్యర్థులను మన ఓటు మనకి నినాదంతో గెలిపించుకోవాలని ఇంతకుముందు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగి ంది. గురువారము రోజు చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి ప్రముఖ బిసి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని బీసీ ఐక్యవేదిక ముఖ్య నాయకులు కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా పురస్కరించుకొని సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాధికారమే ఏకైక ముఖ్యమని అందరూ పని చేస్తామని కాసానికి తెలియజేయడం జరిగింది. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కూడా పార్టీ బీఫామ్ వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తలు అభిమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించుకుని ప్రణాళిక ప్రకారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు అందరికీ ప్రాధాన్యత ఇస్తూ జెసి ఏర్పాటు చేసుకొని ప్రచారంలోని నిమగ్నం అవుదామని బిసి ఐక్యవేదిక నాయకులకు అధ్యక్షులకు తెలుపడం జరిగింది. తెలుగు రాష్ట్రాల చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు దేవీ రామచందర్ యాదవ్ జేఏసీ ప్లానింగ్ ప్రకారం తెలుగు రెండు రాష్ట్రాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల అధిపత్యములో నడుస్తున్న పవర్ పాలిటిక్స్ గెలుపు బాటలో నడిచి అధికారం మనం సాధించాలని అందుకోసం బీసీ ఐక్యవేదిక రెండు రాష్ట్రాల్లోనూ పనిచేస్తుందని కార్యవర్గం సాక్షిగా కాసానికి తెలపడం జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ యాదవ్ అడ్వకేట్ కాసానితో సంప్రదింపుల సందర్భంగా సమాలోచనలు జరిపారు. ఈ సందర్భం సమావేశంలోఎన్నికల కమిటీ చైర్మన్ అంబటి చెన్నయ్య, సిటీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, నేషనల్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, జేఏసీ కార్యదర్శి రామన్న వీరి సమక్షంలో చర్చలు జరిగినాయి.ఈ సమావేశంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సిరి లింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, అశోక్ యాదవ్ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# అంత్యక్రియలకు దొడ్ల వెంకటేష్ గౌడ్ ట్రస్టు ద్వారా ఆర్థికసాయం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

124 డివిజన్ శంశిగుడా పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీకు చెందిన చాకలి కుర్మయ్య(42) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దొడ్ల వెంకటేష్ గౌడ్ ట్రస్టు సేవలకి ఈ సంధర్బంగా కుర్మయ్య కుటుంబ సభ్యులు ధన్య వాదములు తెలిపారు. అంజయ్య యాదవ్, కె.రమేష్, పోచయ్య, టి.బాబు, ఎల్.రాజు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టో డొల్లతనం




బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టో గత పది సంవత్సరాల పాలనా వైఫల్యాల గురించి మాట్లాడకపోగా, ఇన్నేళ్ళుగా దేశ ప్రజల ఐక్యతకు దండలో దారంలా నిలిచిన లౌకికతత్వాన్నే ప్రమాదంలో పడేసే విధంగా వుంది. బ్రిటీష్ పాలనా కాలం నాటి కంటే ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల లాంటి సమస్యలు అత్యంత తీవ్రమయ్యాయని అనేక నివేదికలు చెబుతున్నా కనీస చలనం మోడీకి, ఆయన పార్టీకి లేదని ఈ ప్రణాళిక రుజువు చేసింది. మోడీ నామ స్మరణతో, అందమైన ఆయన రంగురంగుల చిత్రాలతో, ఆకర్షణీయమైన డిజైనింగ్‌లతో, గంభీరమైన పదవిన్యాసాలతో 69 పేజీల బిజెపి ఎన్నికల ప్రణాళిక పేరు 'సంకల్ప పత్రం'. ఇది దేశాభివృద్ధి కోసం సంకల్పం కాదు, మత రాజ్య నిర్మాణానికి సంకల్పం లాగా వుంది. ఏప్రిల్ 14న సరిగ్గా మొదటి విడత పోలింగ్‌కు ఐదు రోజుల ముందు 24 రకాల మోడీ గ్యారంటీలతో హడావుడిగా విడుదల చేసింది. తమ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ వివాదాస్పద ఎజెండాలు పౌరసత్వ చట్ట సవరణ, ఒకే ఎన్నిక లాంటి వాటిని ఈ ప్రణాళికలో చేర్చడం వెనుక దేశ ప్రజల అభివృద్ధి కంటే మత రాజ్య నిర్మాణమే తమ ప్రాధాన్యత అని మరోసారి చాటుకున్నారు.గత పది సంవత్సరాల మోడీ పాలనలో 80 కోట్ల మందికి పైగా ఉచిత రేషన్, 50 కోట్ల మంది పౌరులకు బ్యాంకు అకౌంట్లు, ఆరు కోట్ల మంది తల్లులు, పిల్లలకు వ్యాక్సినేషన్, పది కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్, 14 కోట్ల కుటుంబాలకు శుద్ధమైన కుళాయి నీరు, నాలుగు కోట్ల మందికి పక్కా ఇల్లు, 46 కోట్ల మంది యువతకు రుణాలు ఇవ్వడం, 11 కోట్ల మంది రైతులకు సంవత్సరానికి ఆరు వేల రూపాయలు సహాయం చేయడం లాంటి వాటి గురించి గొప్పగా చెప్పుకున్న ఈ ప్రణాళికలో, 2014 నాటి నల్లధనం వెలికితీత, ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, ధరల నియంత్రణ, అవినీతి అరికట్టడం లాంటి కీలకమైన హామీల అమలు ఎలా జరిగిందో చెప్పలేకపోయారు.కరోనా సమయంలో 2020 ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన (పిఎంజికెఎవై)' పథకం ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇవ్వడాన్ని చెప్పిన బిజెపి, కరోనా మహమ్మారి దుష్ఫలితాలు ఇంకా ప్రజలను పట్టి పీడిస్తున్న ఈ ఉచిత బియ్యం పథకాన్ని 2022 డిసెంబర్‌లో ఎందుకు నిలిపివేశారో చెప్పలేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందిస్తున్న ఆహార సరుకుల సబ్సిడీకి కోట్లు ఖర్చు చేశామంటున్న మోడీ ప్రభుత్వం, 2014-15 బడ్జెట్‌లో యుపిఎ ప్రభుత్వం 6.4 శాతం నిధులు ఆహార సబ్సిడీ కోసం కేటాయించగా, ఈ ప్రభుత్వం 2024-25 నాటికి 4.3 శాతానికి తగ్గించిన విషయాన్ని కావాలనే దాచింది. 125 దేశాల ప్రపంచ ఆకలి సూచికలో మన దేశం 2018లో 103వ స్థానం నుండి, 2023 నాటికి 111వ స్థానానికి దిగజారిన విషయంపై ఈ ప్రణాళిక మౌనం దాల్చింది. పది కోట్ల మంది మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందించామని చెప్పుకున్న బిజెపి తన పాలనలో గ్యాస్ లబ్ధిదారుల్లో సుమారు కోటి మంది సంవత్సరంలో ఒక్క సిలిండర్ కూడా కొనలేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇటీవల ప్రకటించడం పట్ల తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారు. ప్రపంచమంతా పెట్రోల్ ధరలు, ఆహార సరుకుల ధరలు తగ్గుతున్నా మన దేశంలో 2014-2024 మధ్య గ్యాస్ రూ.410 నుండి రూ.1200 (మార్చి 8న వంద రూపాయలు తగ్గించారు), డీజిల్ 62 నుండి 93, పెట్రోల్ 72 నుండి 106, సన్‌ఫ్లవర్ ఆయిల్ 80 నుండి 160, పప్పుదినుసులు 75 నుండి 150కి పెరగడానికి కారణాలు ఏమిటో ఈ ప్రణాళికలో లేవు. మోడీ ఈ పది సంవత్సరాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లపై వేసిన పన్నుల వల్ల అదనంగా రూ. 26.74 లక్షల కోట్లు, జిఎస్‌టి పేరుతో వివిధ రకాల సరుకులపై అదనంగా రూ. 31.25 లక్షల కోట్లు మొత్తం రూ. 58 లక్షల కోట్ల భారాలు ప్రజలపై వేశారు. ఆరు కోట్ల మంది తల్లులు, పిల్లలకు వ్యాక్సినేషన్ చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడామని బిజెపి ప్రభుత్వం చెబుతుంటే, ఐదు సంవత్సరాల లోపు వున్న 36 శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపంతో వుండాల్సిన బరువు కంటే తక్కువగా వున్నారని, మహిళల్లో 15 నుండి 49 సంవత్సరాల లోపు వున్న మహిళల్లో రక్తహీనతతో బాధపడుతున్న వారు 2015-16లో 53 శాతం మంది వుండగా, 2020 నాటికి 57.2 శాతానికి పెరిగిన విషయాన్ని దాచారు. 2013-14 కేంద్ర బడ్జెట్‌లో వైద్యానికి 2.05 శాతం కేటాయిస్తే 2024-25లో కేవలం 1.9 శాతం నిధులు కేటాయించారు. ఇండోనేషియా మన కంటే పది రెట్లు వైద్యానికి ఖర్చు చేస్తుంది. అభివృద్ధి చెందుతున్న 50 దేశాలు వైద్యం కోసం చేస్తున్న ఖర్చులో మన దేశం స్థానం కింద నుండి పదోస్థానం.

రాముడి విగ్రహ ప్రతిష్ట చేసిన ఉత్తరప్రదేశ్‌లో 16 వేల ఉద్యోగాలకు 50 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం ఈ దేశ నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. 2014లో నిరుద్యోగ రేటు 2.1 వుండగా 2024 నాటికి 8.1 శాతానికి పెరిగింది. గత 43 సంవత్సరాల్లో నిరుద్యోగం ఇంత తీవ్ర స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. 2023 అక్టోబర్ నాటికి నాలుగు కోట్ల 20 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. డిగ్రీ ఆపైన చదువుకున్న వారిలో 25 ఏళ్ళ లోపు 42.3 శాతం, 25-29 ఏళ్ళ లోపు 22.8 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా-2023' రిపోర్టు ప్రకటించింది. వ్యవసాయ సంక్షోభంతో గ్రామీణ నిరుద్యోగం భారీగా పెరిగింది. 2016-2023 మధ్య నాలుగు కోట్ల మంది ప్రజలు వ్యవసాయాన్ని వదిలి పట్టణాలకు, నగరాలకు వలసలు వచ్చారు. వ్యవసాయ రంగానికి కేటాయించే కేంద్ర బడ్జెట్ మోడీ పాలనలో క్రమంగా తగ్గి ఈ సంవత్సరానికి 2014తో పోలిస్తే 30 శాతం తగ్గింది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కోసం తెచ్చిన వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన చారిత్రాత్మకమైన ఆందోళనలో 752 మంది రైతులు మరణించారు.

# ప్రభుత్వంపై ప్రజల అవిశ్వాసం..!

## జీవనోపాధిపై ఆందోళన 72% మంది ఆదాయాల్లో పతనం ధరలు పెరిగాయని 90% మంది వెల్లడి

న్యూఢిల్లీ :

దేశ వ్యాప్తంగా మెజారిటీ ప్రజలు తమ జీవనోపాధిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మూడింట ఒక వంతు మంది నిరాశాలో ఉన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చిలో వెల్లడించిన వినియోగదారుల విశ్వాస సర్వేపై సిఎస్‌డిఎస్-లోక్‌నీతి ప్రీపోల్ సర్వే విశ్లేషణ నిర్వహించింది. ప్రస్తుతం హెచ్చు ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆదాయాలు పడిపోవడం ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. ఇవి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎకు ఎదురుగాలిగా నిలువనున్నాయి. ఈ ప్రీపోల్ సర్వేలో 32 శాతం మంది పెరుగుతున్న నిరుద్యోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం కారణంగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి మూడింట ఒక్క వంతు మంది ఆసక్తి చూపడం లేదు. ఆర్‌బిఐ ఇటీవల మార్చి 2 నుంచి 8వ తేదిల మధ్య 19 నగరాల్లో నిర్వహించిన సర్వేలో 6,083 మంది అభిప్రాయాలను సేకరించింది. ఈ సర్వేలోనూ నిరుద్యోగం, ధరలు, ఆదాయాల తగ్గుదలపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి.

ఆర్‌బిఐ సర్వే ప్రకారం.. ఏడాది క్రితంతో పోల్చితే ఉపాధి అవకాశాలు పెరిగాయని.. అయినప్పటికీ 38 శాతం మంది నిరుద్యోగం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా ముందు నాటి స్థాయికి అవకాశాలు చేరుతున్నాయని పేర్కొన్నారు. ఏడాది క్రితంతో పోల్చితే ఆదాయాలు చాలా తక్కువగా ఉన్నాయని 22 శాతం మంది పేర్కొన్నారు. ఇం తక్రితం 2014-15 నాటి సర్వేతో పోల్చితే 10 శాతం అదనం ప్రతికూలత పెరిగింది. 27 శాతం మంది ఆదాయాలు పెరగ్గా.. 50 శాతం మంది ఆదాయాలు అలాగే ఉన్నాయి. ప్రతీ ఏడాది పెరుగుతున్న వస్తు ధరలు భారం అవుతున్నాయి. ఆర్‌బిఐ సర్వే ప్రకారం.. ఏడాది క్రితంతో పోల్చితే ధరలు పెరిగాయని 90 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు అలాగే ఉన్నాయని 9 శాతం మంది, తగ్గాయని ఒక్క శాతం మంది ఆర్‌బిఐ సర్వేలో పేర్కొన్నారు. ఏడాది క్రితం ఆర్థిక వ్యవస్థ పేలవంగా ఉండగా.. ఇటీవల కొంత మెరుగు పడిందని తెలిపింది. ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రజల్లో ఇప్పటికీ 2015-16 నాటి స్థాయికి విశ్వాసం చేరలేదు. ఏడాది క్రితంతో పోల్చితే ఆర్థిక వ్యవస్థ బాగోలేదని 36 శాతం మంది పేర్కొన్నారు.



## నాలుగేళ్లలో టెక్ పరిశ్రమలో 35% మంది మహిళ ఉద్యోగులు

### టీమ్‌లీజ్ డిజిటల్ అంచనా

న్యూఢిల్లీ :

టెక్నాలజీ పరిశ్రమలో 2027 నాటికి మహిళా ఉద్యోగుల సంఖ్య 35 శాతానికి చేరొచ్చని టీమ్‌లీజ్ డిజిటల్ అంచనా వేసింది. ప్రస్తుతం 25 శాతం మంది మహిళా ఉద్యోగులున్నారని పేర్కొంది.. 'ఉమెన్ ఎట్ ది హార్ట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎవల్యూషన్' అనే శీర్షికతో ఆ సంస్థ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఈ నివేదిక భారతదేశంలోని మహిళా టెక్ వర్క్‌ఫోర్స్‌లోని వివిధ అంశాలను పరిశీలించింది. రాబోయే రోజుల్లో క్వాంటం కంప్యూటింగ్ సైంటిస్ట్, బ్లాక్‌చెయిన్ డెవలపర్, ఎఐ ఎథిక్స్ ఆఫీసర్, ఎఐ పరిశోధకుడు, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్, 5జి టెక్నాలజీ స్పెషలిస్ట్, ఎడ్జ్ కంప్యూటింగ్ స్పెషలిస్ట్ వంటి సాంకేతిక విభాగాల్లో అధిక డిమాండ్ ఉంటుందని పేర్కొంది.

## భారీ విస్తరణపై ఎంజి మోటార్ దృష్టి

న్యూఢిల్లీ :

తృతీయ, నాలుగో శ్రేణీ నగరాలపై కీలక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. 2025 మార్చి నాటికి 270 నగరాల్లో 520 టచ్‌పాయింట్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది ముగింపు నాటికి కొత్తగా 100 టచ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకున్నామని ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బజ్వా తెలిపారు. ప్రతీ డీలర్‌షిప్‌లోనూ తమ అన్ని కొత్త మోడళ్లు ఉండేలా చూస్తామన్నారు. తమ తదుపరి జర్నీ ఎంజి 2.0 పట్ల చాలా ఆసక్తిగా ఉన్నామన్నారు. ప్రస్తుతం ఏడాదికి లక్ష యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్నామని.. దీన్ని 3 లక్షలకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. ఎంజి మోటార్ ఇటీవలే జెఎస్‌డబ్ల్యును సంయుక్త భాగస్వామిగా ఎంచుకుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

## ఇన్విగా హెల్త్‌కేర్ ఈక్విటీ ఫండ్ ఏర్పాటు

హైదరాబాద్ :

ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులో తేవడమే లక్ష్యంగా ఇన్విగా హెల్త్ కేర్ ప్రయివేటు కొత్తగా ఈక్విటీ ఫండ్‌ను ప్రారంభించినట్లు హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌సిజి) వ్యవస్థాపకుడు డాక్టర్ అజరు కుమార్ తెలిపారు. వ్యవస్థాపకులకు మద్దతును అందించడానికి దాదాపుగా రూ.167 కోట్లు (20 మిలియన్ డాలర్లు) ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానవ శ్వాసకోశ వైరల్ వ్యాధుల కోసం వినూత్నరీకాంబినెంట్ వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన బయోటెక్ స్టార్టప్ మైన్‌వాక్స్‌లో తొలి పెట్టుబడి పెట్టినట్లు ప్రకటించారు.

## మహీంద్రా నుంచి కొత్త బొలెరో నియో ప్లస్

న్యూఢిల్లీ :

మహీంద్రా అండ్ మహీంద్రా భారత మార్కెట్లోకి కొత్త బొలెరో నియో ప్లస్ మోడల్‌ను విడుదల చేసింది. ఈ సీటర్ వాహన ధరల శ్రేణీనీ రూ.11.39 లక్షలుగా- రూ.12.49 లక్షలుగా నిర్ణయించింది. పాత మాడల్‌తో పోలిస్తే ఈ కొత్త వేరియంట్ ధర రూ.1.50 లక్షలు అధికంగా ఉంది.



# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20మంది ఎమ్మెల్యేలు

అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు

మేం ఊరుకున్నా..రేపు మోడీ ఊరుకుంటాడా

మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు

కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు

లోక్‌సభ ఎన్నికల తరవాత రాజకీయ గందరగోళం

బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది

తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది

22నుంచి బస్సు యాత్రలు చేపడతాం

బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టుకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించారన్నారు. తాము దొరక బట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. ల్గ÷తు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేత స్కైలాబ్ అనుచిత వ్యాఖ్యలు తగదు ..బిఆర్ఎస్ నేతలు




మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి. స్కైలాబ్ నాయక్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలసన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావులపై చేసిన అనుచిత వ్యాఖ్యల పై బిఆర్ఎస్ నేతలు ఘాటుగా ఖండించారు. మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, బిఆర్ఎస్ నాయకులు బైరం సంపత్, మాలోత్ రవీందర్ నాయక్, లావూరి శ్రీను నాయక్, పున్నానాయక్, ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, వినోద్ నాయక్, దస్రునాయక్, కుర్ర శ్రీనునాయక్, పాచునాయక్, వీరనాయక్, లింగానాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ ఫయాజ్, కొండల్ మాట్లాడుతూ జిల్లా మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావులపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. నోరు అదుపులో పెట్టుకోవాలని కోరారు. భాస్కర్ రావు రాగ్యానాయక్ కుమారుడికి అదనపు కలెక్టర్ పోస్టు, కోడలికి ఎంపిపి పోస్టుఇచ్చారని లబ్ది పొంది విమర్శించడం తగదన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసం భాస్కర్ రావు గత ప్రభుత్వాలు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యాయని, భాస్కర్ రావు హయంలో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలిపారు.. మొన్నటి వరకు అధికార పార్టీలో ఉండి, కుటుంబ సభ్యులు వివిధ పదవులు, హోదాలు అనుభవించి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే, పార్టీ ఫిరాయించిన నాయకులు అసత్య, నిరాదరణ, వ్యక్తిగత దూషణలు చేయడం సబబు కాదని, తప్పుడు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి: బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, అక్షిత బ్యూరో:



అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన క్రమం లో నగరం లో స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా వరద నివారణ నిమిత్తం పోతన నగర్ ప్రాంతం లో చేపట్టి కొనసాగుతున్న పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి పనులలో వేగం పెంచాలని అధికారుల ను ఆదేశించారు.అజర హాస్పిటల్ ప్రాంతం లో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించి స్లాబ్ పనులు పూర్తి అయినందున ర్యాంపు, సైడ్ వాల్స్ నిర్మించాలని అన్నారు. అలంకార్ వద్ద పూర్తి అయిన జంక్షన్ పనులను కమీషనర్ పరిశీలించారు. టి టి డి జంక్షన్ ఏర్పాటు పూర్తయినందున బ్యూటిఫికేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నయీంనగర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనుల ను పరిశీలించి బల్దియా చే కొనసాగించ బడుతున్న పైప్ లైన్ షిఫ్టింగ్ పనులను, ఆర్%ఢ%బి వారిచే చేపట్టబడిన బ్రిడ్జి తొలగింపు (కూల్చివేత) పనులను, నయింనగర్ నుండి ప్రెసిడెన్సీ స్కూల్ వరకు నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కమీషనర్ పరిశీలించారు.అదేవిధంగా రాజాజీ నగర్ వద్ద పాత కల్వర్టు స్థానం లో నూతనం గా నిర్మించ తలపెట్టిన కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జవహర్ నగర్ లో అప్రోచింగ్ పనులు రిటెయింగ్ వాల్స్ ర్యాంప్స్ పనులను వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. వడ్డేపల్లి జంక్షన్ లో సుందరీకరణ పనులు కొనసాగుతున్నందున అట్టి పనులను త్వరితం గా పూర్తి చేయాలనీ,ఫాతిమా జంక్షన్ వద్ద నిర్మాణపనులు ఇప్పటికే పూర్తయినందున బ్యూటీఫికేషన్ పనులు పూర్తి చేయాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, ఈ ఈ లు రాజయ్య, సంజయ్ కుమార్, టి పి ఎస్ బషీర్, ఏ ఈ లు హరి కుమార్, విజయ లక్ష్మి , స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులకు ఎసరు

నవరత్నాల పేరిట పందేరంతో ఓటు బ్యాంక్

వైకాపా ఓడిస్తేనే ప్రజలకు మేలన్న టిడిపి

విజయవాడ,అక్షిత ప్రతినిధి :

నవరత్నాల పేరిట డబ్బు పంచుతున్నామని చెప్పి ఎస్సీ సబ్‌ప్లాన్ కేటాయింపులు ఎత్తివేశారని టిడిపి విమర్శుల చేస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు నిలిచిపోయింది. ఫలితంగా దళితులకు ఉన్నవి కూడా పోయాయని టిడిపి నేత నక్కా ఆనంద్‌బాబు మండిపడుతున్నారు. మరోవైపు ఈ ప్రభుత్వం తమదే అని భావిస్తున్న దళితులకు గ్రామాలలో పెత్తందార్ల నుంచి పరాభవం ఎదురవుతోంది. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి. విద్యావంతులైన దళితులు ఇప్పుడిప్పుడే వాస్తవాలను గ్రహిస్తున్నారు. వీరంతా రేపటి ఎన్నికల్లో జగన్ నిజస్వరూపం గమనిస్తారని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించాలన్న సదుద్దేశంతో ఏర్పాటుచేసిన డ్వాక్రా గ్రూపులను కూడా సంక్షేమం పేరిట నిర్వీర్యం చేస్తున్నారని టిడిపి నేతలు విరుచుకుపడుతున్నారు. డ్వాక్రా గ్రూపుల విషయంలో టిడిపి ముందు నుంచి పట్టుదలగా పనిచేసింది. వారే తమ ఓటుబ్యాంకుగా భావించింది. అయితే సిఎం జగన్ ఇప్పుడు మరో రకంగా వారికి అండగా నిలుస్తున్నారు. అయితే విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, మద్యం ధరలు భారీగా పెంచి, నవరత్నాల పేరుతో పంచుతున్నారని టిడిపి విమర్శలు చేస్తోంది. ఇవన్నీ కూడా ఎన్నికల్లో ప్రభావం చూపుతాయని నక్కా ఆనంద్ బాబు అన్నారు. ఉత్పాదక రంగాలపై ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవడం వల్ల రెవెన్యూ లోటు భారీగా పెరిగిపోతుంది. ఆ పరిస్థితి ఏర్పడితే జీఎస్‌డీపీ పడిపోయి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తోంది. ఓటు బ్యాంకును తీర్చిదిద్దు కోవడానికై ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా పంచిపెట్టడం పరికాదని విమర్శలు వస్తున్నాయి. డ్వాక్రా మహిళలను సొంత కాళ్లపై నిలబడకుండా చేసి ప్రభుత్వ సాయం కోసం అర్రులు చాచేలా చేస్తున్నారని మండిపడుతున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో చంద్రబాబు ప్రభుత్వం రెండు లక్షల కోట్లు అప్పు చేసిందని జగన్ విమర్శించారు. ఇప్పుడు ఏడాదికే లక్ష కోట్లు అప్పు చేశారని టిడిపి అంటోంది. ఆదాయం పాత అప్పుల వడ్డీ చెల్లించడానికి కూడా సరిపోదని అంటున్నారు. ప్రతిపాదిత నీటి ప్రాజెక్టులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఎక్కడివక్కడే నిలిచి పోతాయని హెచ్చరిస్తున్నారు.

## వాకర్స్, కూలీలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ ప్రచారం







మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంప్ రాజీవ్ స్టేడియంలో గురువారం మార్నింగ్ వాక్ లో వాకర్స్ తో కలసి మాట్లాడిన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఈ సందర్భంగా వారు వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల అనంతరం అతి త్వరలోనే వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మిర్యాలగూడ రైతు బజారు సందర్శించి రైతులతో మాట్లాడుతూ అనంతరం బస్టాండ్ ఎదురుగా గల సంతోష్ టీ స్టాల్ వద్ద టీ తాగుతూ స్థానికులతో చర్చించారు. అనంతరం



మున్సిపల్ కాంప్లెక్స్ సమీపంలో కూలీల అడ్డా వద్ద కార్మికులతో మాట్లాడారు. అనంతరం అమ్మ హెటల్ నందు అల్పాహారం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాకు వ్యయ పరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

లోక సభ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాకు వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ 2012 బ్యాచ్ కి చెందిన కళ్యాణ్ కుమార్ దాస్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రానికి రాగా, ఆర్ అండ్ బి అతిథి గృహంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ పూలబోకేతో స్వాగతం పలికారు. వీరు లోకసభ ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా వ్యయపరిశీలకులుగా వ్యవహరిస్తారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారిక సెల్ ఫోన్ నెంబర్ 8121446758 లో అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నిక్షల అధికారి దాసరి హరి చందన తెలిపారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి లో పార్లమెంట్ స్థానాలకు నామినేషన్లు. స్వీకరణ షూరు...

మేడ్చల్ అక్షిత బ్యూరో.ఏప్రిల్ 17 గురువారం

మేడ్చల్ మల్కాజిగిరి,– 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ లో భాగంగా గురువారం జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్, 3. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలది పవన్ కుమార్ నామినేషన్ 4. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బేగరి లోకేష్ నామినేషన్ 5. అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం 6. ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్ నామినేషన్, 7. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్ నామినేషన్, 8. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసి మొత్తం 9 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు...

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

## పలుచోట్ల అభ్యర్థుల నామినేషన్లు దాఖలు

**హైదరాబాద్/విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరఫున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

# సిఎం జగన్‌పై రాయి దాడి కేసు

## వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విజయవాడ,అక్షిత ప్రతినిధి :**

సీఎం జగన్‌పై రాయిదాడి కేసులో అనుమానితుడిని విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం యువకుడిని కోర్టులో హాజరుపర్చారు. సీఎంపై రాయి విసిరింది అతనేనని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు పోలీసులు సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. మరో వైపు.. రాయి దాడి వ్యవహారంపై విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలైంది. పోలీసుల అదుపులో ఉన్న ఆరుగురి వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం ఈ పిటిషన్ వేశారు. న్యాయవాది కమిషనర్‌ను నియమించాలని పేర్కొన్నారు. ఇంకెవరిని ఇరికిస్తారో అనే భయంతో కాలనీ వాసులు కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. రెండు, మూడు వీధులు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుల వివరాలు తెలపాలంటూ న్యాయవాది సలీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# ఎపిలో విస్తృతంగా సోదాలు

## భారీగా లిక్కర్ డంప్ స్వాధీనం

**ఒంగోలు, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా ఎన్నికల వేళ సోదాలు విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్‌కు తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయటపడ్డాయి. ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు. ఈ స్కెచ్‌కు సూత్రధారిగా భావిస్తున్న మేడం రమణారెడ్డి, లిక్కర్ నిల్వ చేసిన మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆరుగురు సేల్స్‌మన్‌పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్ వెల్లడించారు. రమణారెడ్డి, అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం అక్రమ నిల్వ, సరఫరాపై సీరియస్‌గా ఉందని.. పైగా ఎన్నికల సీజన్ నడుస్తుందని? ఎవరు తప్పుడు పనులు చేసినా కఠిన సెక్షన్లు పెట్టి లోపల వేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# యూ ట్యూబర్‌కు పోలీసుల షాక్

## తప్పుడు వార్తలు ప్రసారం చేసినందకు అరెస్ట్

**బెంగళూరు,అక్షిత ప్రతినిధి :**

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ లపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి. పబ్లిసిటీ కోసం రీల్స్ చేసే యూట్యూబర్లు ఎక్కువగా ఇలాంటి న్యూస్ ను షేర్ చేస్తున్నారు. యూట్యూబర్లు తమ ఛానెల్ సబ్ స్క్రైబర్లను పెంచుకునేందుకు ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తున్నారు పోలీసులు. తాజాగా తప్పుడు వార్తలు షేర్ చేసిన ఓ యూట్యూబర్ ను ఎయిర్ పోర్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బెంగళూరులోని కెంపెగౌడ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టులో 24 గంటలపాటు గడిపానని వీడియో రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేసిన యూట్యూబర్ వికాస్ గౌడను పోలీసులు అరెస్ట్ చేశారు. యెలహంక కు చెందిన వికాస్ గౌడ ఏప్రిల్ 7న మధ్యా హ్నం 12.06 గంటల ప్రాంతంలో ఎయిర్ ఇండియా బెంగళూరు –చెన్నై టికెట్ కొనుగోలు చేసి ఎయిర్ పోర్టులోకి వెళ్లాడు. ÷÷–లట్ ఎక్కకుండా ఎయిర్ పోర్టు పరిసరాలు మొత్తం తిరిగాడు. అంతేకాదు మొబైల్ ఫోన్ లో వీడియో రికార్డు చేశాడు. ఏప్రిల్ 12 న వికాస్ గౌడ తన యూబ్యూటర్ ఛానెల్ లో ఈ వీడియోను పోస్ట్ చేశాడు. తాను 24 గంటలు ఎయిర్ పోర్టులోనే గడిపానని.. ఎయిర్ పోర్టు మొత్తం తిరిగాను..నన్ను ఎవరూ పట్టుకోలేదు.. కనీసం చెకింగ్ కూడా చేయలేదు.. ఇది ఎయిర్ పోర్టు భద్రత సిబ్బంది లోపం అని షేర్ చేశాడు. 1.13 లక్షల మంది సబ్ స్క్రైబర్లను కలిగి ఉన్న వికాస్ గౌడ ఛానెల్ లో ఈ వీడియోను షేర్ చేసి ఎయిర్ పోర్టులో భద్రత లోపించింది రాశాడు. ఈ వీడియో అయిన తర్వాత ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ వింగ్ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్ ఈ విషయాన్ని తెలుసుకొని ఏప్రిల్ 15న అతనిపై ఫిర్యాదు చేసింది. వికాస్ గౌడ తప్పుడు సమాచారం షేర్ చేశాడని ఫిర్యాదులో తెలిపింది. వికాస్ గౌడ్ కేవలం నాలుగైదు గంటలు మాత్రమే ఎయిర్ పోర్టులో ఉన్నాడు.. కానీ విమానంలో చెన్నైకి వెళ్లలేదు.. ఇది దేశీయ విమాన సంస్థ అయినందున ఇమ్మిగ్రేష న్ ద్వారా వెళ్లనవసరం లేదని ఎయిర్ పోర్టు సెక్యూరిటీ సిబ్బంది చెప్తున్నారు. పబ్లిసిటీ కోసమే వికాస్ గౌడ్ అలా చేశాడని తమ ఇన్వెస్టిగేషన్ లో తేలిందని పోలీసులు చెప్పారు. వికాస్ గౌడపై ఐపీసీ సెక్షన్ 505, సెక్షన్ 448 కింద కేసు నమోదు చేశామన్నారు పోలీసులు.. సో.. యూట్యూబర్లు జర జాగ్రత్త ..లేకుంటే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సి వస్తుంది.

# పలుచోట్ల ఉరుములతో కూడిని వాన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు ఆహ్లాదపరిచాయి. అక్కడక్కడా జల్లులు కురిశాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగర శివార్లలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఉప్పల్, చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, చెంగిచెర్ల, కీసర, కొంపల్లి,చర్లపల్లి, కాప్రా, కుషాయిగూడ, జవహర్ నగర్, నేరేడుమెట్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ తెలిపింది. అయితే రేపు పగటి పూట భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాయంత్రం కాస్త వానలు పడి, ఉక్కపోత పెరుగుతుందని చెబుతున్నారు.

# 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం

## బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు

## మల్కాజిగిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు

## సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు

## ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# కాంగ్రెస్ తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

## మళ్ళీబిజెపి అధికారంలోకి వస్తే ప్రమాదంలోకి రాజ్యాంగం

## బిజెపి గెలిస్తే మైనార్టీలకు ప్రమాదం

## పార్లమెంటులో మీ గొంతు వినిపించాలంటే రఘువీర్ రెడ్డి గెలిపించాలి

## దేశంలోనే అత్యధిక మెజార్టీతో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలి

## మతోన్మాద శక్తి మోడీని చిత్తుగా ఓడించాలి

## కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయం

## ఎంపీగా పార్లమెంటులో బిజెపిని గడగడలాడించా

## హైవే ,రైల్వే, ధాన్యం కొనుగోళ్ల కోసం పార్లమెంటులో పోరాడిన

## కాంగ్రెస్ తోనే దేశంలో సుస్థిర పాలన

**కోదాడ, అక్షిత ప్రతినిధి :**

భారతదేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు గురువారం కోదాడ పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశంలో ఆయన ఉద్వేగంతో ప్రసంగించారు బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు మోడీ మతతత్వ ఫాసిస్టు విధానాలకు గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. భారతదేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీలో గెలిపించాలన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ అభ్యర్థి పద్మావతిని రికార్డు మెజార్టీతో గెలిపించారని కార్యకర్తలకు నాయకులకు రుణపడి ఉంటామన్నారు తాను ఎంపీగా పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతు వినిపించానన్నారు హైవే కోసం రైల్వే కోసం ధాన్యం కొనుగోళ్ల కోసం పార్లమెంటులో బాని వినిపించి మోడీ ప్రభుత్వాన్ని గడగలరాడించానన్నారు. 94 నుండి కోదాడ నియోజకవర్గం లో 30 ఏళ్ల పాటు మీ ఆదరాభిమానాలతో తాము కుటుంబ సభ్యులుగా కొనసాగుతున్నామన్నారు మీ గుండెల్లో ప్రేమాభిమానాలతో జీవిస్తున్నామన్నారు తమది రాజకీయ సంబంధం కాదని ఈ నియోజకవర్గ ప్రజలతో కుటుంబ సంబంధం అన్నారు కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు మే 13న జరిగే ఎన్నికల వరకు నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అతి పెద్ద మెజార్టీతో గెలిపించాలన్నారు రఘువీర్ రెడ్డి పార్లమెంటులో నీ గొంతును వినిపించి నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయమన్నారు కమ్యూనిస్టులతో ఎప్పటికీ తనకు స సంబంధాలు ఉంటాయన్నారు కమ్యూనిస్టులు అడిగే ప్రతి పనిని చేస్తామన్నారు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా గెలిపిస్తే నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతుకనవుతానన్నారు కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన దొరుకుతుంది అన్నారు ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ రావాలన్నారు మాజీ మంత్రి జానారెడ్డి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు కమ్యూనిస్టు నాయకులు గన్న చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కాగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు మంత్రి ఉత్తమ మాట్లాడుతున్నంత సేపు కార్యకర్తలు చప్పట్లతో సభా ప్రాంగణంలో మారుమోగించారు ఈ సమావేశంలో టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, సీనియర్ నాయకులు బాబు ముత్తవరపు పాండురంగారావు జడ్పిటిసి కృష్ణకుమారి వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కౌన్సిలర్లు పలు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ శాఖల అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# తెలంగాణ అంకాపూర్ కథ

తెలంగాణలోని అంకాపూర్ అనే గ్రామం నేపథ్య కథతో తెరకెక్కిస్తున్న చిత్రం 'టీచర్'. కలర్స్ స్వాతి, నిఖిల్ దేవాదుల, నిత్యశ్రీ, రాజేంద్రగౌడ్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కలర్స్ స్వాతి టీచర్ పాత్రలో కనిపించనుంది. '90స్-ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' వెబ్‌సిరీస్ ఫేమ్ ఆదిత్యహాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ మేడారం నిర్మాత. దర్శకుడు మాట్లాడుతూ 'చదువు అంతగా రాని ముగ్గురు డల్ స్టూడెంట్స్ కథ ఇది. ఓ టీచర్‌ని కలిసిన తర్వాత వారి జీవితం ఎలా మారిందనేది ఆసక్తికరంగా ఉంటుంది. సరదా సన్నివేశాలు, అందమైన..అమాయకమైన ప్రేమ, భావోద్వేగాలతో ప్రతి ఒక్కరి హృదయాలను స్పృశిస్తుంది.



# మధ్యతరగతి అరుంధతి

కమల్‌కామరాజు, మోనికా చౌహాన్ జంటగా నటిస్తున్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి'. విక్రాంత్ కుమార్ దర్శకుడు. గూడూరు ప్రణయ్ రెడ్డి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. బుధవారం ఈ సినిమాలోని టైటిల్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. సునీల్‌కశ్యప్ స్వరాలను అందించారు. దర్శకుడు మాట్లాడుతూ 'మధ్యతరగతి ఇల్లాలు అరుంధతి కథ ఇది. ఆమె ఓసారి సత్యనారాయణ స్వామి వ్రతం చేయాలనుకుంటుంది. అప్పుడే అనుకోకుండా ఓ సమస్య వస్తుంది. దాని నుంచి తను ఎలా బయటపడిందన్నదే చిత్ర కథ. కామెడీ ప్రధానంగా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగుతుంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర బృందం పేర్కొంది.



# హారర్ మిస్టరీ థ్రిల్లర్ కథాంశంతో..

యువ హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నటిస్తున్న కొత్త సినిమాను శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవార ప్రకటించారు. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు.



# శ్రీవిష్ణు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్



కిరణ్.

'సామజవరగమన' 'ఓం భీమ్ బుష్' చిత్రాలతో వరుస విజయాల్ని అందుకున్నారు యువ హీరో శ్రీవిష్ణు. ఆయన నటిస్తున్న తాజా సినిమా విశేషాలను శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వెల్లడించారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సందీప్ గుణ్ణం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఓ వినూత్నమైన పాయింట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, శ్రీవిష్ణు పాత్ర సరికొత్త పంథాలో ఉంటుందని దర్శకుడు తెలిపారు. 'ఇప్పటికే ఈ సినిమా అరవైశాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది. పరిశోధనాత్మక థ్రిల్లర్ జోనర్‌లో విభిన్న కథాంశమిది' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: విద్యాసాగర్, సంగీతం: కాలభైరవ, ఎడిటర్: శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: మనీషా ఏ దత్, దర్శకత్వం: హుస్సేన్

# కొత్త కాన్సెప్ట్‌లకే ప్రాధాన్యతనిస్తా!

'పొలిమేర-2' చిత్రంతో హీరోగా మంచి విజయాన్ని అందుకున్నారు సత్యం రాజేష్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'టెనెంట్'. వై.యుగంధర్ దర్శకత్వంలో మోగుళ్ల చంద్రశేఖర్ రెడ్డి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం సత్యం రాజేష్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగే కథ ఇది. భార్యభర్తల మధ్య వచ్చే సమస్యల గురించి చర్చిస్తుంది. ప్రశాంతంగా సాగిపోతున్న వారి జీవితంలో అనూహ్యంగా చోటుచేసుకున్న సంఘటనలేమిటన్నదే చిత్ర ఇతివృత్తం. మర్డర్ మిస్టరీ కథ కాబట్టి ప్రతి సన్నివేశం ఉత్కంఠను పంచుతుంది' అన్నారు.



# బికినీతో గ్లామర్‌కి గేట్లు ఎత్తేసిన అవంతిక మిశ్రా

# ఉపాధి హామీ చట్టం తెచ్చిన సిపిఎంను గెలిపించాలి

## సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ ని గెలిపించండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపు





**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును పోరాడి సాధించిన సిపిఎం ను, చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యుండి. జహంగీర్ గారిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు భాస్కర్ నర్సింహ్మా పిలుపునిచ్చానారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్, అనాజిపురం గ్రామాలలో సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యండి. జహంగీరిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెంచికల్ పహాడ్ గ్రామంలో పని చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. అనాడు వామపక్షాలు, ప్రజా సంఘాలు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ నిరుపేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధికి ఉపయోగపడుతూ రెండు పూటల తిండి తినడానికి ఉపయోగపడుతుందని, గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు గౌరవంగా జీవించడానికి ఉపాధి హామీ పనులు తోడ్పడుతున్నాయని అన్నారు. కానీ నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర కోణం నుండి ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కార్మికుల పైన అనేక భారాలు మోపుతూ చట్టంలో ఉన్న సౌకర్యాలు అన్నింటినీ ఎత్తివేస్తున్నదని మొత్తమే చట్టం లేకుండా చేయాలనే ఆలోచనలో బిజెపి ఉన్నదని ఈఎన్నికల్లో బిజెపి నీ ఓడించకపోతే ఉపాధి చట్టం ఉండదని పేదలందరూ ఐక్యంగా బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదల పైన భారాలను మోపుతున్నదని కార్మిక చట్టాలను కాలరాస్తూ పనివారాన్ని పెంచుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పూర్తిగా విఫలమయ్యాయి అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ప్రజా ఉద్యమాల సారధి సిపిఎం సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్ , కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లను ఓడించండి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

- పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**నాంపల్లి అక్షిత న్యూస్**

పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని మండలంలోని మేల్లవాయి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అవినీతికర కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి 10 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు దేశాన్ని దోచిపెట్టిందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి విపరీతమైన ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలిపారు ప్రభుత్వ రంగ సంస్థలను దోపిడీదారులకు కట్టబెట్టారని తెలిపారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని ఉన్న ఉద్యోగాలను ఉడబికి నిరుద్యోగాన్ని పెంచి పోషించారని తెలిపారు దేశంలో మత ఘర్షణలు సృష్టించి లబ్ధి పొందాలి అనే ప్రయత్నాలు బిజెపి చేస్తుందని విమర్శించారు బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు కోరుకుంటుందని అన్నారు. బిజెపి ఓడించాలని అన్నారు కాంగ్రెస్ రాష్ట్రంలో కోతి చేష్టలు మాని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు ఆరు గ్యారెంటీలు అంటూ ఊదరగొడుతున్నారని ఈ రాష్ట్రం అభివృద్ధికి అవసరమైన ఎజెండా కాంగ్రెస్ వద్ద లేదని తెలిపారు బిఆర్ఎస్ రాష్ట్రంలో నిరుద్యోగుల పొట్ట కొట్టిందని దోపిడీదారులకు బార్ల తలుపులు తెరిచి దోపిడీ అందినంత దోచేశారని అన్నారు ఎన్నికల్లో ప్రజా సమస్యల కోసం నికరంగా నిలబడి పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు రేపు 19న సిపిఎం అభ్యర్థి నామినేషన్ వేనున్నట్లు అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మేల్లవాయి శాఖ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు భాషపాక ముత్తిలింగం కొమ్ము ముఖేష్ రాములు వెంకటయ్య సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందజేత...

### మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కి...



**మేడ్చల్, అక్షిత బ్యూరో,గురువారం ఏప్రిల్ 17**

హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బిఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి వివేకానంద్ ఎమ్మెల్సీ లు యెగ్గె మల్లేశం బొగ్గారపు దయానంద్ ఎన్నికల ఇంచార్జ్ లు నందికంటి శ్రీధర్ జహంగీర్ పాషా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

**మిర్యాలగూడ, అక్షితప్రతినిధి:**



ప్రధానినరేంద్ర మోడీ హెూమంత్రి అమిత్ షా ఆర్ఎస్ఎస్ లు దేశ ప్రజాస్వామ్యాన్ని విచ్చిన్నం చేసేకుట్రలు చేస్తున్నాయని సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకుడు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అత్యధిక స్థానాలు సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవి చెప్పడం ఖాయమని అయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఎన్నికుట్రలు కుయుక్తులు చేసినా నూట ఎనభై నూట తొంబై స్థానాల కంటే ఎక్కువ గెలిచే అవకాశం లేదని సర్వేలు చెప్తున్నప్పటికీ బిజెపి నేతలు చంకలు గుద్దుకోవడం హాస్యాస్ప దమన్నారు. దేశంలో ఇండియా కూటమిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని కట్టబెట్టి రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయాలని దేశ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నరన్నారు. మతం పేరుతో ఓట్లు అడిగే బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళు జలగలాగా పీల్చి పిప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. ఎన్నికల్లో రెండు పార్టీలను ఓడించి నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## టి పి టి ఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో టెట్ 2024 ఉచిత శిక్షణ తరగతులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



2024 సంవత్సరం మే లో జరుగనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2024 రాసే అభ్యర్థులు మరియు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కొరకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ,రాష్ట్ర కౌన్సిలర్ కుర్రేముల యాదగిరి, జిల్లా అధ్యక్షులు బి. లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. ఎన్. రాజులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉచిత శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు సమరశీల ఉద్యమాలు చేస్తూ అనేక ప్రజా ఉద్యమాలలో కీలక భూమిక పోషిస్తూనే మరోవైపు సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని అందులో భాగంగా ఉపాధ్యాయుల అర్హత పరీక్ష టెట్ 2024 లకు అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే జనగామలో ఉచిత శిక్షణ ఇచ్చి నమూనా పరీక్షలు నిర్వహిస్తుందని తెలియజేశారు. టెట్ 2024 రాసే అభ్యర్థులు మరియు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు ఈ ఉచిత శిక్షణ తరగతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణా తరగతులను తేదీ 24-4-2024 నుండి 11-5-2024 వరకు స్థానిక ఏకశిలా పబ్లిక్ స్కూల్ ,హైదరాబాద్ రోడ్డు నందు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని, రిజిస్ట్రేషన్ కొరకు 9 5 7 3 1 4 1 3 6 5 మరియు 9 8 4 8 3 6 2 6 7 2 ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు వజ్రయ్య, అంకుశావాలి, శ్రీరాములు, శ్రీహరి, మండల బాధ్యులు రాజారెడ్డి, లక్ష్మణ్ జి,వరప్రసాద్ ,గణేషు ,శివ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కై 22లోగా ఫారం-12 ను సమర్పించాలి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనేఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం- 12 ను సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. 22 తర్వాత సమర్పించే ఫారాలు పరిగణనలోకి తీసుకోబడవని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లోక సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇదివరకే ఉద్యోగులు వారి పేర్లను, ఇతర వివరాలను సమర్పించిన వారందరూ తక్షణమే ఓటరు గుర్తింపు కార్డు,డ్యూటీ ఆర్డర్ ఇతర వివరాలతో ఫారం- 12డి ని సమర్పించాలని అన్నారు. హెూమ్ వోటింగ్ లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ,అత్యవసర సేవలు అందించే వారికి ఫారం 12-డిని, అదేవిధంగా ఎన్నికల విధులలో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, వివరాలను సమర్పించాలని ,ఈనెల 22లోగా వీటిని సమర్పించాలని ఆమె పునరుద్ఘాటించారు.

## కేసీఆర్ అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ పార్లమెంటు సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్పార్లమెంట్ ఎన్నికల పై దిశానిర్దేశం చేసిన కేసీఆర్పార్టీ భీఫామ్ ను డా.సుధీర్ కుమార్ కి అందచేసిన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మరియు ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీ లు, జడ్పీ చైర్పర్సన్ లు,జిల్లా పార్టీ అధ్యక్షులు,పార్లమెంట్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేసీఆర్ మే13 న జరగబోయే లోక్ సభ ఎన్నికల వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి, హన్మకొండ జడ్పీ ఛైర్మన్ డా.సుధీర్ కుమార్ కి బీ ఫామ్ ను అందచేశారు.

## జిల్లా వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లు

జగిత్యాల, జిల్లాలో మరో పక్షం రోజుల తర్వాత కోతలు ప్రారంభం అయి, కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. ఈ క్రమంలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గతంలో ఎదురైన సమస్యలు దృష్టిలో ఉంచుకొని సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరా శాఖాధికారి పేర్కొన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రా రైస్ మిల్లులు, రైస్ మిల్లుల నుంచి సైతం గన్నీ బ్యాగులను సేకరించాలని భావిస్తున్నారు.

## ముందు జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దూరం.. డాక్టర్ హరీష్ కంచర్ల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం వైద్యరంగంలో క్యాన్సర్ కు అదునాతన మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని ప్రజలు అపోహలు వీడి ధైర్యంగా ఉండాలని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల అన్నారు. బ్లడ్ క్యాన్సర్లపై అవగాహన కల్పించేందుకు, గురువారం యశోద హాస్పిటల్, సోమాజిగూడ, హైదరాబాద్ వారి అధ్వర్యంలో స్థానిక స్వాగత్ గ్రాండ్ హెూటల్ లో బ్లడ్ క్యాన్సర్ పై విజయం సాధించిన వారి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చన్నారు. బ్లడ్ క్యాన్సర్, హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారని, ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఉన్నాయన్నారు. దేశంలో సంవత్సరానికి 7.80 లక్షల కొత్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయని, దేశంలో ప్రతి 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందన్నారు. ప్రతి 20 సెకన్లకు ఒకరు బ్లడ్ క్యాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారికి పూర్తిగా నయం చేసే అవకాశం ఉందన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ రోగులకు నయం చేస్తున్నామన్నారు. బ్లడ్ క్యాన్సర్ లో సక్సెస్ రేట్స్ కీమోథెరపీ టార్గెటెడ్ థెరపీ ద్వారా 80-90% మించి వుంటుందని చెప్పారు. బ్లడ్ క్యాన్సర్ పరిశోధన చికిత్సలో తాజా పురోగతిని ఉన్నదన్నారు. ప్రస్తుతం వచ్చే మెజారిటీ బ్లడ్ క్యాన్సర్లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ వంటి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో నయం చేయవచ్చన్నారు. ఈ టార్గెటెడ్ థెరపీలు, ఈ ఇమ్యునోథెరపీల ద్వారా పొరుగు ఆరోగ్యకర కణాలను ప్రభావితం చేయకుండా రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయన్నారు. మిర్యాలగూడకు చెందిన 24 ఏళ్ల సాఫ్ట్ వేర్ స్టూడెంట్ కి, 28 సంవత్సరాల బ్యాంకు ఉద్యోగికి ప్రాణాంతక అక్యూట్ లింఫొబ్లాస్టిక్ లుకేమియా కోసం కీమోథెరపీ చేయించుకున్నారని, ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతంగా వున్నారన్నారు. జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దూరం చేయవచ్చన్నారు. సమావేశంలో డాక్టర్ బాలాజీ నాయక్ కార్పొరేట్ రిలేషన్ మేనేజర్ పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు




వార్త 8లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 19 ఏప్రిల్ 2024 పేజీలు : 8


# నామినేషన్ల స్వీకరణ షురూ

## 4 గురు అభ్యర్థులు 6 సెట్ల నామినేషన్లను దాఖలు కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోకసభ ఎన్నికలలో భాగంగా గురువారం మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి 4 అభ్యర్థులు 6 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. చోల్లేటి ప్రభాకర్ స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరఫున వారి ప్రతిపాదకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తరఫున రచ్చ సుభద్రా రెడ్డి ఒక సెట్ నామినేషన్ ను, ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు 2



సెట్ల నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.





## చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం పహారా వుండాలి

వార్త 8లో




వార్త 2లో

## రైతు సమస్యలే అజెండాగా ప్రజల్లోకి : ఎంపీ నామ



## నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలి...!

వార్త 8లో



## తాగు నీటి సమస్యలు తలెత్తొద్దు

వార్త 2లో

## అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ. వి.ఎం ల తరలింపు

వార్త 2లో





## హస్తం గుర్తుకే ఓటేద్దాం ..

వార్త 8లో

# తాగు నీటి సమస్యలు తలెత్తొద్దు





## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అడవి దేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద ఉన్న టెయిల్ పాండ్ ఇన్ టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ తాగునీటికి పరిస్థితిని పరిశీలించారు. ఇన్ టేక్ వెల్ లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాగునీరు, భవిష్యత్తులో అవసరమయ్యే తాగునీరు తదితర విషయాలను అధికారులతో చర్చించారు . వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి సమస్యలు ఉత్పన్నం కాకుండా తాగునీటి పంపులను ప్రస్తుతం ఉన్న నీటిమట్టానికంటే మరో 10 ఫీట్లు కిందికి దించాలని ఆయన అధికారులకు సూచించారు .ప్రస్తుతం ఉన్న నీటితో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, 90 ఎమ్ ఎల్ డి నీటిని మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలు మున్సిపాలిటీకి తాగునీరు వస్తుందని, అదేవిధంగా మరో 60 ఎంఎల్ డి నీరు సూర్యాపేటకు వస్తుందని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారు. అనంతరం ఆయన ఉదయ సముద్రం రిజర్వాయర్ ను తనిఖీ చేసి అక్కడ తాగు నీటి పరిస్థితిని పరిశీలించారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయగా పాయింట్ .54 టీఎంసీ నుండి 1.05 టీఎంసీలకు నీరు పెరిగిందని మూడు నెలలకు సరిపడే తాగునీరు ఉందని జూలై వరకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. మిషన్ భగీరథ ఇంట్రా సమస్యలు ,బల్క్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఇంట్రా సమస్యలకు తావు లేకుండా, రోజువారి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వేసవిలో తాగునీటి సరఫరాకు గాను వేసవి ప్రణాళికలో భాగంగా తాగునీటి సమస్యలు వస్తే ఎదుర్కొనే%శీ%దుకుగాను అన్ని ఇంట్రా సబ్ డివిజన్ల వద్ద మూడు పంప్ సెట్ లను అదనంగా సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, సీఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

**-రాష్ట్ర సరిహద్దుల మీదుగా ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు**

**-రాత్రి 11 గంటల లోపు దుకాణాలు మూసివేయాలి**

**-బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా అంతరాష్ట్ర సరిహద్దులో పటిష్టమైన చెక్



పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళుతున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు నగలు ఇతరత్రా సొత్తును సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 15 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు.

# రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి : ఎంపీ నామ

**-కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు ఎమ్మెల్సీలు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు జడ్పీచైర్మన్లు పార్టీ కార్యవర్గ సభ్యులు ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్‌మ్యాప్‌పైన పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై వారితో విస్తృతంగా చర్చించారు. సరికొత్త పంధా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కు చెందిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాజీ డీసీసీబీ అధ్యక్షులు కూరాకుల నాగభూషణంజిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు పార్టీ నాయకులు ఆర్జేసీ కృష్ణ బొమ్మెర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ. వి.ఎం ల తరలింపు.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంఎస్.లు పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎంలు గోదాం లో ఈవీఎంలు తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెజర్వ్ 25 శాతం తో బి.యు లు 1500, సి.యు లు 1500, అలాగే 40 శాతం రిజర్వ్ తో 1680 వివి ప్యాడ్లు. అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ. ఆర్.ఓ ల ఆధ్వర్యంలో పోలీస్ భద్రత నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని అలాగే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల స్టాంగ్ రూమ్ లో భద్రతా తదుపరి రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు మాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ శ్రీనివాస్ , ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కళాశాలల ఎంపికకు ధరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాల నుంచి 2024-25 సంవత్సరమునకు గాను యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీ, డిసెబుల్డ్ విద్యార్థిని విద్యార్థులకి ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఎంసెట్ శిక్షణ అందించుటకు కార్పోరేట్ కళాశాలల ఎంపికకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిణి కె. లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల వైద్య ఖర్చులు 100 శాతం ప్రభుత్వం భరించేందుకు కృషి

విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కారానికి కృషి

విశ్రాంత ఉద్యోగుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కోదాడ నియోజకవర్గం లో వైద్య, విద్య సదుపాయాలు 100 శాతం కల్పిస్తాం

సాగర్ ఎడమ కాల్వ పై లిఫ్ట్ ఇరిగేషన్ 100% పునరిద్దారిస్తాం

గత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులను విస్మరించింది

హెల్త్ కార్డులు గత ప్రభుత్వ కాలంలో నిరుపయోగంగా ఉన్నాయి

విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు నైనా భరిస్తుంది..మంత్రి ఉత్తమ్

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి లకు ఘన సన్మానం

విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యవర్గ సమావేశానికి మంత్రితోపాటు ఎమ్మెల్యేలు పద్మావతి జై వీర్రెడ్డి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డి మాజీ ఎమ్మెల్యే చందర్రావు హాజరు







**కోదాడ అక్షిత ప్రతినిధి**

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూ లంగా ఉందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాల యంలో విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమావేశం అనంతరం మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు ప్రధానంగా హెల్త్ కార్డులతో 100% వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేసిందన్నారు హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికిని ఏ వైద్యశాలలో కార్డుల ద్వారా ఉద్యోగులు ఉచిత వైద్యం పొందలేకపోయారన్నారు. విశ్రాంత ఉద్యోగుల వైద్యం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రితో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు కోదాడ నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాలకు నూరు శాతం అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి విద్యాసంస్థల కు కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను తమ దృష్టికి తేవాలన్నారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులన్నింటినీ నూరు శాతం పనిచేసే విధంగా పునరుద్ధరిస్తా మన్నారు గత ప్రభుత్వం హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ నిర్వీర్యం అన్నారు తాను మంత్రిగా మరమ్మతుల గురైన శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు ఐదు కోట్లు రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు 40 కోట్లు మంజూరు చేశానని గుర్తు చేశారు ఎమ్మెల్యే పద్మావతి ఇటీవల పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో రోడ్లు భవనాల శాఖ మంత్రి వెంకట్ రెడ్డి తో కోదాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు ప్రాతినిధ్యం చేశారన్నారు తాను కూడా రిటైర్డ్ ఉద్యోగమేనని హాస్యాస్పదంగా గుర్తు చేసుకున్నారు కోదాడ నియోజ కవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేం దుకు కృషి చేస్తామన్నారు సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి జానారెడ్డి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రఘువీర్ రెడ్డి, మాట్లాడుతూ తప్పకుండా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య తమ సంఘం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరా రెడ్డికి పూర్తి మద్దతునిస్తుందని వెల్లడించారు పలు సంఘ సమస్యలను మంత్రి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోలు రాంబాబు కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు కోశాధికారి అమృత రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మాజీ డిసిసిబి అధ్యక్షులు పాండురంగారావు పలు మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న కుంభం కృష్ణారెడ్డి - సొంతగూటి కె చేరుకున్న కుంభం



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు మొన్న ఏపూరి సోమన్న, నేడు కుంభం కృష్ణారెడ్డి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో గురువారం నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు కుంభం విజయకృష్ణ రెడ్డి నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కార్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పూల వెంకటయ్య, వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్, పెద్దిరెడ్డి రాజు, కృష్ణారెడ పాల్గొన్నారు.

## వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి :**

అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గురువారం డి ఈ వో ఎంఈఓ లు హెచ్ఎంలు కాంప్లెక్స్ హెచ్ఎంలు నోడల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ బూతులు ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పోలింగ్ తేది లోపున పూర్తి చెయాలని , పాఠశాలల యొక్క కరెంటు బిల్లులను పాఠశాలల నిధుల ద్వారా చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని పోలింగ్ బూతులు ఉన్న పాఠశాలలో రాంపులు, కరెంటు ,టాయిలెట్స్ వంటి వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంఈఓ లు పాఠశాలల హెచ్ఎంలు పిల్లలకు అత్యవసరమైన చిన్నచిన్న పలులు పూర్తి అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరివేక్షించి కావాల్సిన అత్యవసరమైన పనులను త్వరగా పూర్తి అయ్యేలా కమిటీలతో చర్యలు తీసుకోవాల న్నారు. హెచ్ ఎం మొబైల్ యాప్ లో అమ్మ ఆదర్శ పాఠశాల యాప్



ను డౌన్లోడ్ చేసుకొని పనిలోయొక్క పురోగతిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అలాగే ప్రతిరోజు ఫోటోలను కూడా యాప్ నందు పెట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు 23వ తేదీ నుండి సెలవులు కావున పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క తాళాలను పంచాయతీ సెక్రెటరీలకు అందజేయాలని హెచ్ఎం లకు కలెక్టర్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్లో డిఇఓ అశోక్ కుమార్ ,హేచ్ ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన చేర్యాల నాయకులు

**చేర్యాల,ఏప్రిల్ 18 అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని గురువారం హైదరాబాదులో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలవడం జరిగినది. ఈ సందర్భంగా కొమ్ము నర్సింగరావు మంత్రితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ కోసం కృషి చేసిన నాయకులను గుర్తించాలని,గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కార్యకర్తలు అక్రమ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారిని గుర్తించాలని, అలాగే పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది పార్టీలో చేరి డబ్బులు ఆశ చూపైనా పదవులు సంపాదించాలని ఆలోచనలో ఉన్నారని,అలాంటి వారిని గుర్తించి పార్టీ పదవులకు గాని నామినేటెడ్ పదవులకు గాని ఎంపిక చేయరాదని ఇప్పటికే కొంతమందికే పార్టీకి సంబంధం లేని వారికి నామినేటే పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.గత 30,40 సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేసిన వారిని పార్టీకి దూరం పెడుతూ నామినేటె పదవులకు దూరం చేస్తున్నారని మంత్రికి ఆవేదన వ్యక్తం చేయడం జరిగినది. ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యని వారికి నామినేటెడ్ పదవులు ఉండడం కొంతమంది సీనియర్ కార్యకర్తలు జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు.ఈ విషయాలపై స్పందించిన మంత్రి కార్యకర్తల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారని, అలాగే రేపు జరిగే భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయాలని మంత్రి సూచించారని అన్నారు. మంత్రి ని కలిసిన వారిలో మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి ఖజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలుగల దుర్గయ్య, బోడిగం నర్సిరెడ్డి, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



గ్రామ పంచాయతి కార్మికులు పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరి చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం మండల కేంద్రం లోని యం యస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన పాల్గొని మాట్లడుతూ గత 7, 8 నెలలుగా జీపీ కార్మికుల వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడ్తున్నారు. చాలి, చాలని వేతనలతో జీవితాన్ని గడుపుతున్నారని అందులో వేతనాలు సకాలం లో రాక పూట గడవక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి వారి సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఎండాకాలం లో నాలుగు గంటలు రెస్ట్ ఇవ్వాలి. ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన కార్మికులకు ఎండ దెబ్బ తగిలే అవకాశం ఉంది. ప్రభుత్వం వారికి రక్షణ కల్పించాలి అని కోరారు.

# రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం

## నల్గొండ పార్లమెంటు ఎన్నికల ఎస్సిసెల్ ఇంచార్జ్ గా నర్సింగ్ వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎస్సి సెల్ ఇంచార్జ్ గా మిర్యాలగూడకు చెందిన నర్సింగ్ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సీనియర్ దళిత కాంగ్రెస్ నాయకుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడిగా ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నా సేవలను గుర్తించి నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం, మాజీ సిఎల్పి నాయకుడు కుందూరు జానారెడ్డి రాష్ట్ర ,మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ,పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లకు,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజారిటీ తీసుకొని రావడానికి నాపై పెట్టిన భాధ్యతను పార్లమెంటు పరిధిలోని దళిత కాంగ్రెస్ శ్రేణులను చైతన్య పరచి పనిచేస్తానని తెలిపారు.

# నవ వధువు కు ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్ రూ.6,116 కళ్యాణలక్ష్మి కానుక



**వేములపల్లి అక్షితప్రతినిధి:**

మండలంలోని మొల్కపట్నం గ్రామంలో పందుల చిన్న సైదులు–సావిత్రమ్మ దంపతుల కుమార్తె అనిత వివాహం సందర్భంగా గ్రామకళ్యాణలక్ష్మి కానుకగా ఎన్ఎస్ బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం నవ వధువు కు రూ.6116 అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పందుల సైదులు, కానుగు రాములు, జెరిపోతుల విష్ణు, రాచూరి అర్జున్, భారీ లింగయ్య, పందుల రమణయ్య, పందుల భీమయ్య, సోమన పోయిన చిన్న సైదులు, భారీ వెంకన్న, ఉగ్గిడి సింహాద్రి, జెరిపోతుల హరీష్, పోలబోయిన సైదులు, జె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపురం బిఆర్ఎస్ కార్యకర్తలు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తొర్రురు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలం, కొండాపురం గ్రామానికి చెందిన సుమారు 100 మందికి పైగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వికలాంగుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిన్నింటి రవీందర్ రావు, మాజీ ఉప సర్పంచ్ బలగం యాకయ్య, మాజీ ఉప సర్పంచ్ కన్నెబోయిన సింహాద్రి, వార్డు మెంబర్లు కొండా కవిత, మేడి పద్మ – యకయ్య, కన్నెబోయిన కుమార స్వామి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మేడి ప్రశాంత్, మహిళా కార్యకర్తలు, బీఆర్ఎస్ యూత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకిరాల హరి ప్రసాద్ రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ కృష్ణ, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, కాంగ్రెస్ నాయకులు మదారపు అశోక్, రాదారపు రాజుఅబ్దుల్, గాదె రమేష్, బూత్ కన్వీనర్ ఖాదర్ పాషా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అంగిరేకుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులకు ఆశీర్వాదం

వేములపల్లి అక్షితప్రతినిధి:
మండలం లోని మొల్కపట్నం గ్రామానికి చెందిన పందుల చిన్న సైదులు సావిత్రమ్మ దంపతుల కుమార్తె అనిత వివాహముగురువారం మిర్యాలగూడ పట్టణం లోని ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ వివాహ వేడుకలో వేములపల్లి వైస్ పాదూరు గోవర్ధన,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# దేశంలో ప్రజాస్వామ్యం,లౌకిక వాదం గెలుపు చారిత్రాత్మక అవసరం: డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు...

## రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం...

## ఈ ఎన్నికల్లో ఆర్.టి.ఐ కార్యకర్తలు, మేధావులు విద్యావంతులు మంచి నాయకులను గెలిపించు కోవాలి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మేధావులు,విద్యావంతులు,దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, దేశం విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే, లౌకిక వాదాన్ని గెలిపించేలా కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జనగాం లోని విజయ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి,ప్రేమ సేవా సదన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్న కలలను సాకారం చేసే,ప్రధానినీ గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీనీ పరిచయం చేశారన్నారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వాని కి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టీఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, కాపాడు కొనాలన్నా, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే, దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుల గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండాలంటే, ఆర్టీఐ కార్యకర్తలు కీలకమని, త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో ఆర్టిఐ కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మాజీ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్, పంచాయత్ రాజ్ ఎం ఏ కరీం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అధికారుల్లో అవినీతి తగ్గిగిందని, చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ,పారదర్శకత కు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు,అడ్వకేట్ ఎ.ఉమాపతి, రిటైర్డ్ తహసీల్దార్ బాగిర్తి వెంకటేశ్వర్లు,నీలం స్వామి,రహమాన్, సదా నందరావు ,సమాచార హక్కు వికాస సమితి జిల్లా,మండల అధ్యక్షు లు నీలం రవి, నీల గోపాల్,వరంగల్ జిల్లా అధ్యక్షులు సాదుల పూర్ణచందర్,చౌడే మహేందర్, శ్రీరామ్ మల్లేశం,మహమ్మద్ గౌస్,పోతు గంటి సంపత్,చింతకింది వెంకటేశ్వర్లు,బాబు, కుడుదుల యాదగిరి, శ్రీనివాస్,నాగరాజు,శ్రీకాంత్,రామకృష్ణ పాల్గొన్నారు.




# షిర్డి సాయి మందిర్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

## -ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం గాంధీ చౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర వచ్చి పోయే బాటసారల కోసం మజ్జిగ స్టాల్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వచ్చిన అతిథిని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు వారి సతీమణి సామ్రాజ లక్ష్మి మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువతో సత్కరించి బాబా ప్రతిభను బహుకరించారు. 50 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని అన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. గురువారం వ్యయ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్ తో కలిసి లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం మీడియా సర్టిఫికేషన్ మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ మాట్లాడుతూ డబ్బు మద్యం ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిఘా బృందాలకు సిసి కెమెరాలు జిపిఎస్ ట్యాగ్ సిస్టం అమర్చి కంట్రోల్ రూం లో ఏర్పాటు చెందిన స్క్రీన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సి-విజిల్ 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం నాటికి సి-విజిల్ ద్వారా 38 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ ద్వారా 64 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రచార ఖర్చును అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ సిపిఓ ఏ శ్రీనివాస్ అధికారులు ఉన్నారు.



# గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




## మృతి చెందిన ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి

### ఆర్. వెంకట్ రెడ్డి. ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కు గురై 6వ తరగతి చదువుచున్న విద్యార్థి సీహెచ్ ప్రశాంత్(12) గత ఆరు రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయని,ఎం వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలో ప్రశాంత్ తల్లిదండ్రులను, తాత,నానమ్మ, అమ్మమ్మ, మేనమామలను కలిసి ఓదార్చి, వారికి దైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అస్వస్థ తకు గురయ్యారని,ఐతే గమనించాల్సిన విషయం ఏమిటంటే.. భువనగిరి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన తెలంగాణా రాష్ట్రం లో మొదటిదీ కాదు చివరిదీ కాదని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో సుమారు 982 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గురుకుల పాఠశాలల్లో దాదాపు 5,58,923 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. కొన్ని గురుకులాల దుస్థితి, విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయమైన స్థితిలో ఉన్నాయని , అట్టహాసంగా గురుకులాలు ఏర్పాటు చేయడం, ఉన్న వాటిని జూనియర్ కాలేజీలుగా అఫ్ గ్రేడ్ చేయడం చేసారు కానీ ఉపాధ్యాయులను నియమించే ప్రక్రియను, మౌలిక వసతుల కల్పన ను గాలికి వదిలి వేసారని ఆయన ఆరోపించారు. అత్యధిక శాతం గురుకులాలు ప్రైవేటు భవనాలలో కొన్ని జిల్లాల్లో రెండు మూడు గురుకులాలు ఒకే భవనంలో నిర్వహిస్తున్నారని , వసతుల విషయంలో కానీ భోజన విషయంలో కానీ నిర్ణయించిన ప్రమాణాలు పాటించకుండా రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది విద్యార్థులు అస్వస్థకు గురైన వారు కొందరైతే, కొంత మంది ప్రాణాలు విడిచిన వారు ఉన్నారని ఆయన అన్నారు .విద్యార్థుల భోజన నాణ్యతా మీద కానీ, నాణ్యమైన విద్య అందించడంలో కానీ,తల్లిదండ్రులు బయటి వారికి ఎవ్వరికీ కూడా ఫిర్యాదు చేయవద్దని చేసిన వారికి టిసి లు ఇచ్చి పంపి వేస్తామని గురుకుల పాఠశాలల సిబ్బంది చే బెదరింపులు, అంతే కాకుండా ఈ విషయాలు అడిగిన పిల్లలను శారీకంగా హింసకు గురి చేసిన సంఘటనలు కూడా నిత్యం జరుగుతున్నాయని ఆయన అన్నారు. గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనను గాలికి వదిలి వేసారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 76% గురుకులాలు అర కొర వసతులతో అద్దె భవనాలలో నడుస్తున్నాయని ( బి. సి 119 కి 103, మైనారిటీ 204 కు 190 ,%ూజ%: 238 కు 136 అద్దె భవనాలలో). కే జీ బి వి లల్లో ఉన్న 1,00,536 ఆడ పిల్లలు మౌలిక సదుపాయాలు లేక చాల ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన తెలిపారు. రోజుకు మూడు పూటలు భోజనానికి కలిపి మొత్తం 30 రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు బడ్జెట్ ను పెంచాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో అనుసరించాల్సిన ప్రమాణాలపై నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించాలని, అవి ఖచ్చితంగా అమలు అయ్యేలా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని , ప్రత్యేక కమిషన్ ను వేసి గురుకుల పాఠశాలల తీరును పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక ఉద్యమ నాయకురాలు బుద్ధుల సునీత లు ఉన్నారు.



# దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దేవరుప్పుల పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో భాగ ంగా ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెం డింగ్ కేసులు, స్టేషన్ పనితీరును పోలీస్ కమిషనర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మహేందర్ రెడ్డి , ఎస్. ఐ చెన్న కేశవులును అడిగి తెలుసుకున్నారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ ఈటెల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న జి హెచ్ ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎల్బీనగర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

మల్కాజ్గిర పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసేందుకు వారి నివాసం శామీర్పేట్ నుండి మేడ్చల్ కలెక్టరేట్ వరకు నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న జి హెచ్ ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎల్.బి నగర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరయు డివిజన్ బిజెపి నాయకులు, వివిధ మోర్చా నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న బిజేపి అభ్యర్థి రమేష్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రచార రథాలను ప్రారంభించిన వరంగల్ బిజెపి లోకసభ అభ్యర్థి ఆరూరి రమేష్

ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ బిజెపి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి... కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలను కలిసిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్...







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిన అనంతరం... రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, భువనగిరి పార్లమెంటు ఎన్నికల విషయంలో గెలుపే లక్ష్యంగా జనగామ నియోజకవర్గం లో పార్టీ కేడర్నంత కలుపుకొని పోయి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రతి కార్యకర్తను కలుపుకుపోయి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేయాలి అన్నారు.

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్...**

మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జనగామ నియోజకవర్గం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ లతో కలిసి కష్టపడి పార్టీ కోసం కృషి చేయాలన్నారు. వీరితో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కె. చంద్రశేఖర రావు చేతుల మీదుగా బి ఫారం అందుకున్న భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశం...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం రోజు భువనగిరి పార్లమెంటు ఎన్నికకు పోటీచేయుటకు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామా మల్లేష్ కి "బీ" ఫారం అందజేసీన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు... కార్యక్రమంలో జనగామ గౌరవ శాసన సభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి... భువనగిరి పార్లమెంటు గులాబీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా ఎం.సాయికుమార్ గౌడ్,జాయింట్ సెక్రటరీగా ఆర్.అరుణ్ కుమార్‌ల నియామకం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కి చెందిన ఎం.సాయికుమార్ గౌడ్ ను మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సేక్రటరీగా ను జాయింట్ సెక్రటరీ గా ఆర్.అరుణ్ కుమార్ లను నియమిస్తూ నియామక పత్రాలను వారికి గురువారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్ల లోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ గౌడ్, ఆర్. అరుణ్ కుమార్ మాట్లడుతూ ప్రజా పాలన తో ప్రజల మనస్సులు చూరగొన్న కాంగ్రెస్ పార్టీ కి క్రియాశీలకంగా సేవ చేసే అవకాశం మాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ఎంపీ ఎన్నికలలో కష్టపడి గడప గడపకు తిరిగి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో తాండ్ర. రామ చందర్ గౌడ్, దోర్నాల రవికుమార్ గౌడ్, రాంబాబు, సురేష్, నవీన్ నేత, తదితరులు పాల్గొన్నారు.



# నేడు భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎం.డి. జహంగీర్ నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎం.డి. జహంగీర్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా భారీరోడ్డు షో, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. కావున నేడు 19న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి గ్రామ, గ్రామాన వేలాదిమంది ప్రజలు భువనగిరి పట్టణానికి తరలిరావాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున జనగామ పట్టణంలో పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ పట్టణకమిటీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, వీరతెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి కేంద్ర బిందువైన భువనగిరి నియోజకవర్గం నుండి పార్లమెంటులో ఎర్రజెండా ప్రాతినిథ్యం ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ, కార్పొరేట్, మతోన్మాద విధానాలపై నికరంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని బిజెపి మతోన్మాదాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. అనునిత్యం ప్రజా సమస్యలే ఏజెండా పోరాడుతున్న పార్టీ సిపిఎం పార్టీ అని, సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే పార్లమెంట్ కు పంపిస్తే ప్రజాసమస్యలపై పాలకులను నిలదీస్తారని తెలిపారు. ఈ దేశప్రజల మధ్య కులాలు, మతాలు, దేవుళ్ళపేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాదులు ఒక దిక్కు, నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో తెలంగాణను ఆగంపట్టించిన నాయకులు, ప్రజలకు మోసపుమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాయకులు మరోదిక్కు నిస్వార్ధంగా అనునిత్యం ప్రజలతో మమేకమై అన్న అంటే నేనున్నానంటూ వచ్చే మన భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎం.డి. జహంగీర్ గారి సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటువేసి గెలిపించాలని ప్రజలందరినీ మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 19న భువనగిరిలో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ గారి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా జరిగే భారీరోడ్ షో, బహిరంగసభకు సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్ధులు, పార్టీ కుటుంబ సభ్యులు, రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీకార్మికులు, విద్యార్థి, యువజనులు, చేతివృత్తుల పనివారు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలు బిజెపిని ఓడించాలనే అంబేద్కర్ వాదులు, వామపక్ష ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాల నాయకులు బిజెపిని ఓడించాలనే ప్రతి ఒక్కరు ఈ నామినేషన్ కార్యక్రమానికి హాజరై గుజరాత్ కే ప్రధానిలా వ్యవహారిస్తున్న మోడీకి తెలంగాణ సాయుధ రైతంగ ఉద్యమం గుర్తొచ్చేలా,.. మహాసముద్రంలా ప్రజలు తరలివస్తే కళ్ళముందు ఎర్రసముద్రం ఉప్పొంగినట్టు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు కదలిరావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్ట్‌ల వద్ద నిరంతరం పహారా వుండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన జనగామ పోలీస్ స్టేషన్ పరిది ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేసారు.. ఈ సందర్భంగా సిపి చెక్ పోస్ట్ అధికారులు పోలీస్ భద్రత సిబ్బందితో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలోని చెక్పోస్టులలో సిబ్బంది పహారాతో పకడ్బం దీగా చెక్ పోస్టుల్లో విధులు నిర్వహించాలని. ముఖ్యంగా అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని సిపి సూచించారు.అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలి...!

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఎలక్షన్ సెల్ లోని ఎన్నికల సామాగ్రిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రిని పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఎన్నికల సామాగ్రిని పకడ్బందీగా పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఎన్నికల సామాగ్రిని ఎప్పటికప్పుడు వెంటనే పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే ఎన్నికల సామగ్రిని తనిఖీ చేసి, సంబంధించిన సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సామాగ్రి నోడల్ అధికారి కుమారస్వామి, ఏవో రవీందర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత ఎలక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకే ఓటేద్దాం ..

### చేవెళ్ళ ఎంపీగా గడ్డం రంజిత్ రెడ్డినే గెలిపిద్దాం.. వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో ముందుగా దర్గాలో ప్రార్థనలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు ,నరందేర్ రెడ్డి,కార్డినెటర్ రఘునందన్ రెడ్డి ,రాములు గౌడ్,డివిజన్ అధ్యక్షులు భరత్ గౌడ్,పల్లపు సురేందర్,అభిషేక్ గౌడ్, నియోజ కవర్గ నాయకులు,డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, మహిళల అధ్యక్షులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి రోజు మూడు నామినేషన్లు






**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం నాడు ప్రారంభమైనది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జ ండగే తెలిపారు. ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్లతో, స్వతంత్ర అభ్యర్థిగా బేతి నరేందర్ ఒక సెట్ తో, మద్రి స్వామి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ తో కలెక్టరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు వేశారని తెలిపారు.

# నేడు ప్రజా నాయకుడు జహంగీర్ నామినేషన్ కు తరలివచ్చి జయప్రదం చేయండి. - సిపిఎం పిలుపు



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

ప్రజా నాయకుడు సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాంగిర్ నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు మామిడి వెంకటరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.గురువారం వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని చింతబాయి వద్ద సిపిఎం అభ్యర్థి జహం గీర్ గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన శుక్రవారం భువనగిరిలో జరుగు నామినేషన్ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు నేడు పార్లమెంటు ఎన్నికల్లో పేదల కోసం రైతుల కోసం కూలీల కోసం పోరాడే అభ్యర్థిగా జహం గీర్ ముందుకు వచ్చారని అన్నారు,ఒక పేదవాడికి కోటీశ్వరు లకు మధ్యన ఈ ఎన్నికల సమరం జరుగుతుందని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని పేదల కోసం,రైతుల కోసం, కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు నడిపే జహంగీర్ కు అవకాశం ఇచ్చి ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, అంజిరెడ్డి, నర్సింహ,యాదయ్య పాల్గొన్నారు.

# నేటి రాజకీయాలపై విశ్లేషణాత్మకమైన చిత్రం తీయడం అభినందనయం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...

**కోదాడ అక్షిత ప్రతినిధి**

సమకాలిన రాజకీయాలపై, విశ్లేషణాత్మకమైన వెబ్ సినిమా నిర్మించడం అభినందనీయమని నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణం లోని పెన్షన్స్ భవన్లో ప్రస్తుత రాజకీయాలపై నిర్మాతలురోడ్డవేని. శ్రీనివాస్, బుడిగం.లికిత్ కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు ,సాయి నిఖిల్ లు , నిర్మించిన వ్యవస్థ రెండవ భాగం నాయకుడు షార్ట్ ఫిలింను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదిరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. కాగా ఈ షార్ట్ ఫిలిం లో కోదాడకు చెందిన బుడిగం నరేష్, దేవరకొండ రమేష్, గుండపునేని ప్రభాకర్ రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ లు నటులుగా నటించారు. సాయి శ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్ గా పనిచేశారు......

